584) నాట

ప॥ అందుకే పోనీ నగద్దైతిమి । యిందరిని మొఱగేవు యేడ చొచ్చేదే ॥

చ॥ పంతమే కావలె నొండె పతితో నిప్పటి వేళ । పంతమే కావలె గాక సటలేటిదే ।
వంతులకు బెనగేవు వాదూలకు వచ్చేవు । యింతలో రెండూనైతే యేడ చొచ్చేదే ॥

చ॥ నగవే రావలె నొండె నడుమ నీతని తోడి । తెగువ గావలెగాక తిట్టులేటిదే ।
మొగమును జూచేవు మోనాన తలవంచేవు । యెగదిగ పోతలైతే నేడ చొచ్చేదే ॥

చ॥ సిగ్గులే కావలె నొండె శ్రీవేంకటేశు నిట్టే । దగ్గరి కూడుటే కాక తచ్చ నేటిదే ।
అగ్గమై కూడితివి అన్నిమాట లాడితివి । యెగ్గులు నెమ్మెలునైతే నేడ చొచ్చేదే ॥